మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
9848334101
8333000509

సంపుటి 11 | సంచిక 19 | కర్నూలు | బుధవారం 25-02-2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

- ★తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- ★నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- ★కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- ★రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- ★దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. మిగతా.. 2లో


## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్



2లో

- ●సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ●ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ●ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- ●దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు.. భారీగా హుండీ ఆదాయం



2లో

తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ

సర్వదర్శనానికి సుమారు 15 గంటల సమయం



## ప్రభుత్వ వైఫల్యమే కారణం.. కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!

ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

ఒకే పాల వ్యాపారి నుంచి పాలు కొన్న బాధితులు

పలువురి పరిస్థితి విషమం.. ఆసుపత్రిలో చికిత్స

అమరావతి: రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మిగతా.. 2లో

# ఏపీ మోడల్‌గా ఉండాలి

## తపాలాశాఖ సేవలను మరువలేం

- ●జీడీఎస్‌ల ద్వారా రాష్ట్రప్రభుత్వ పౌరసేవలు
- ●ఏపీలో ఎలక్ట్రిక్ సైకిల్ మోడల్‌కు శ్రీకారం చుట్టండి
- ●గుంటూరులో గ్రామీణ డాక్‌సేవక్ సమ్మేళనంలో సీఎం చంద్రబాబు



అమరావతి: 'ప్రపంచమంతా నిపుణులను పంపి అధ్యయనం చేయించి జీడీఎస్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతానని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. ప్రతి జీడీఎస్‌కు ఎలక్ట్రిక్ సైకిల్ ఇస్తామన్నారు. ఏపీని మోడల్‌గా తీసుకుని ఆ ప్రాజెక్టును అమలుచేయాలని కోరుతున్నా. రాష్ట్రప్రభుత్వ సేవలను గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారానే ఇచ్చేలా కేంద్రమంత్రులిద్దరూ డ్రైవ్ చేయాలి' అని సీఎం కోరారు 'తపాలాశాఖ సేవలను ఎప్పటికీ మరువలేం. 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ వ్యవస్థ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందునుంచీ పనిచేస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సమరయోధుల మధ్య లేఖలు, పత్రికలు, మనియార్డర్లు చేరవేయడంలో తిరుగులేని పాత్ర పోషించింది. ఇప్పుడూ సరైన లక్ష్యాలు, మార్గనిర్దేశనం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు. ఆ దిశగా పనిచేస్తూ దేశంలో పటిష్ఠమైన లాజిస్టిక్ వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రప్రభుత్వ పౌరసేవలన్నీ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)ల ద్వారా అందించేందుకు అనువైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా తపాలాశాఖతో తన అనుబంధాన్ని, దేశచరిత్రలో గ్రామీణ డాక్‌సేవక్‌ల భాగస్వామ్యాన్ని వివరించారు. 'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. మిగతా.. 2లో

## ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత

15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




2లో

ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై ఇంకా సంతకం చేయని అమెరికా అధ్యక్షుడు

సుప్రీంకోర్టు తీర్పు ఎఫెక్ట్ తో రేపటి నుంచి ప్రతీకార సుంకాలు బంద్

# పెద్దల సభ కు ఎవరు..?

- ▶ రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజ్యసభపై చర్చ... అధిష్టానం కోటాలో సింఘ్వికి రెన్యువల్
- ▶ మరో స్థానం కోసం తీవ్ర పోటీ... ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాలకు అవకాశం?
- ▶ రేసులో లంబాడా నేత బెల్లయ్య నాయక్
- ▶ బీసీ కోటాలో సీనియర్ నేత వీహెచ్‌కు చాన్స్... పరిశీలనలో మధుయాష్కీ పేరు
- ▶ ఎమ్మెల్సీ పదవి వదులుకోవాల్సి వస్తే రాజ్యసభకు మహేశ్‌గౌడ్?
- ▶ రెడ్డి వర్గానికి ఇవ్వాల్సి వస్తే పరిశీలనలో వేం నరేందర్‌రెడ్డి, కోదండరెడ్డి పేర్లు



హైదరాబాద్: ఈసారి రాష్ట్రం నుంచి పెద్దల సభ కు ఎవరు వెళ్తారన్న చర్చ ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), కేఆర్ సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్)ల పదవీ కాలం ఏప్రిల్ 9తో ముగియనున్న నేపథ్యంలో వారి స్థానంలో ఏర్పడే ఖాళీల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు మిగతా.. 2లో



## మమతా బెనర్జీ నాయకత్వంతోనే ఇండియా కూటమికి మనుగడ

కాంగ్రెస్ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

2లో

సారథ్యం దీదీకి అప్పగించాలని రాహుల్ గాంధీకి సూచన

ఎంపీ పదవి కోసమే అయ్యర్ తాపత్రయం అంటూ మండిపడ్డ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు



- ●ఏఐసీసీకి ఏటీఎంలా తెలంగాణను మార్చినట్లు సీఎం ఒప్పుకొన్నారు
- ●తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు
- ●ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది
- ●రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా మిగతా.. 2లో

# శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

## ఆధారాలు సహా అన్నీ బయటపెడతామని వెల్లడి

- ➤ శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బయటపెడతామన్న నారా లోకేశ్
- ➤ రాజకీయలబ్ధి కోసం దేవుడిని రోడ్డు మీదకు తీసుకువస్తున్నారని మండిపాటు



తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా.. 2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్



2లో

- ●రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ●ఈ ఘటనలో పలువురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- ●బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ●ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను తీవ్రంగా ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురైదుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రభుత్వ వైఫల్యమే కారణం..
# కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

మొదటి పేజి తరువాయి

మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. “పోలీసుల అంతు చూసేదాకా వదలబోము“ అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. “తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం“ అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి
# రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. రైతులు, మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలుకు నిధులు లేవని సాకులు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది. రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు. ప్రజల సొమ్మును ప్రజాప్రయోజనాలకు వాడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను, లగచర్ల గిరిజన భూములను, చివరకు హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూములను కూడా వదలడం లేదు. హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూములను లూటీ చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, దిల్లీకి సంచులు మోయడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మమతా బెనర్జీ నాయకత్వంతోనే
# ఇండియా కూటమికి మనుగడ

ఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమికి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీయే అసలైన నాయకురాలని, ఆమె లేకపోతే కూటమి ఉనికే ఉండదని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ బాధ్యతలను ప్రాంతీయ పార్టీలకు వదిలేయాలని ఆయన రాహుల్ గాంధీకి సూచించారు. గతంలో ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ మణిశంకర్ అయ్యర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన కేరళ సీఎం పినరయి విజయన్‌ను కూడా ప్రశంసించడంతో కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.

అయ్యర్ ఏమన్నారంటే..

కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అయ్యర్, విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమి నాయకత్వ బాధ్యతల్లో ప్రాంతీయ పార్టీల నేతలకు అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీకి ఆయన హితవు పలికారు. ఈ కూటమికి మమతా బెనర్జీ వెన్నెముక వంటి వారు. ఆమె లేని 'ఇండియా' కూటమిని ఊహించలేమని వ్యాఖ్యానించారు. స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ వంటి నేతలు కూటమిని నడిపించే సామర్థ్యం ఉన్నవారని మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.

భగ్గుమన్న బెంగాల్ కాంగ్రెస్..

అయ్యర్ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. అయ్యర్‌కు పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. “మమతా బెనర్జీ తెర వెనుక బీజేపీకి సహకరిస్తున్నారని అయ్యర్‌కు తెలియదా? రాజ్యసభ సీటు కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని మాకు అనుమానంగా ఉంది” అని చౌదరి విమర్శించారు. కాగా, ప్రస్తుతం తమ దృష్టి అంతా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంపైనే ఉందని, అయ్యర్ వంటి సీనియర్ నేతల వ్యాఖ్యలపై ఇప్పుడు స్పందించలేమని టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ పేర్కొన్నారు.

# ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత
## 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల ఉత్పత్తులపై విధించిన వివాదాస్పద టారిఫ్ ల (సుంకాలు)కు బ్రేక్ పడింది. ట్రంప్ నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో నేటి నుంచి ఆ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం అధికారికంగా ప్రకటించింది.

నేటి నుంచే నిలిపివేత..

'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ఇప్పటివరకు వసూలు చేస్తున్న టారిఫ్‌లను అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి నిలిపివేస్తారు. ఈ పరిణామంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన వేల కోట్ల టారిఫ్ సొమ్మును తిరిగి చెల్లిస్తారా (రిఫండ్) లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ట్రంప్ పంతం..

సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టిన ట్రంప్.. ఎలాగైనా 15 శాతం సుంకాలు అమలు చేస్తానని మళ్ళీ ప్రకటించారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్' ఇంకా వెలువడకపోవడంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచి అమలవుతాయా లేదా అన్నది సందిగ్ధంలో పడింది.

# ఏపీ మోడల్‌గా ఉండాలి

మొదటి పేజి తరువాయి

'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు.

'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్-6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ-కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను
# నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను రేపు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. “అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు“ అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

: ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు.

## డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

దిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. “ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. డిజిటల్ అరెస్టులు, ఆర్థిక మోసాల బారినపడి అనేకమంది తమ జీవితకాల సంపాదనను పోగొట్టుకుంటున్నారు. 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు శాఖలకు వెళ్లి, లేదా బ్యాంకు యాప్‌లలో, ఇతరత్రా అధికారిక వేదికల ద్వారానే దీనిని పూర్తిచేయాలి. పింఛన్, రాయితీ, బీమా సొమ్ము, యూపీఐ.. అన్నీ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి. అందుకే బ్యాంకులు తరచూ కేవైసీ, రీ-కేవైసీ కోసం అడుగుతుంటాయి. మోసగాళ్లు ఈ విషయంలోనూ తప్పుడు కాల్స్, ఎస్ఎంఎస్‌లు, మోసపూరిత లింకుల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు” అని మోదీ వివరించారు.

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం భక్తులు 25 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 15 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మొత్తం 76,506 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,049 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4.20 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు రోజు (శనివారం) 82,043 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.74 కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే. శనివారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినా, హుండీ ఆదాయం పెరగడం గమనార్హం.

## బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ.... హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ బయటపెట్టిన సంగతి తెలిసిందే

## భోలేబాబా, వైష్ణవి వంటి సంస్థలు లబ్ధి పొందాయి

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కల్తీ కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగింది కాదని, గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను ఉద్దేశపూర్వకంగా తుంగలో తొక్కడం వల్లే ఈ అపవిత్రత చోటుచేసుకుందని ఆయన విశ్లేషించారు. 2014 నుంచి పక్కాగా సాగుతున్న ఈ-టెండర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం 2020లో పూర్తిగా నీరుగార్చిందని మంత్రి ఆరోపించారు. నెయ్యి సేకరణలో అత్యంత కఠినంగా ఉండాల్సిన నిబంధనలను కేవలం ఐదు నెలల వ్యవధిలోనే సడలించడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆవు పాల ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారని ఆరోపించారు.గత ప్రభుత్వ నిర్ణయాలు భోలేబాబా, వైష్ణవి వంటి నిర్దిష్ట డెయిరీలకు భారీగా లబ్ధి చేకూర్చాయని ఆనం వివరించారు.

# పెద్దల సభ కు ఎవరు..?



ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. అసెంబ్లీలో బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశాలుండటంతో అధికార పార్టీ ఎవరిని రాజ్యసభకు పంపుతుందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఈ రెండింటిలో ఒకటి అధిష్ఠానం కోటాకు వెళ్లనుంది. తెలంగాణకు సంబంధించిన కీలక కేసుల్లో న్యాయవాదిగా ఉన్న ఆ పార్టీ నేత సింఘ్విని రాష్ట్రం నుంచి మరోమారు పెద్దల సభకు పంపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక, రెండో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని పలువురు నేతలు ఎవరికి వారు రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేసుకుంటుండగా, ఈసారి రెడ్డి, బీసీ, ఎస్టీ వర్గాల్లో ఒకరికి చాన్స్ ఉందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

ఎవరిని పంపుతారో?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు దఫాలుగా ముగ్గురిని (రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి) రాజ్యసభకు పంపింది. ఈ జాబితాలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి ఉన్నారు. సింఘ్వికి రెన్యువల్ కావడం దాదాపు ఖరారు కాగా, రెండో సభ్యుడిగా రాష్ట్రం నుంచి రెడ్డి, బీసీ లేదంటే ఎస్టీ వర్గాల నేతల పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి ఈ సీటు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఓటర్లున్న లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం లేకపోవడం, ఇప్పటివరకు నల్లగొండ జిల్లాకు చెందిన శంకర్‌నాయక్‌ను మాత్రమే ఎమ్మెల్సీగా నియమించడం, కార్పొరేషన్ ఛైర్మన్ల విషయంలో పెద్దగా ప్రాధాన్యం కల్పించని నేపథ్యంలో ఈసారి బంజారా నాయకుడిని పెద్దల సభకు పంపే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

ఈ కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఛైర్మన్, ప్రస్తుత ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమకారుడిగా ఆయనకు అటు బంజారా సామాజిక వర్గంలోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ గుర్తింపు కూడా ఉంది. సీఎం రేవంత్ ఆశీస్సులు కూడా ఆయనకున్నాయని, రాహుల్ కోటరీలో తనకున్న సంబంధాలతో ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని బెల్లయ్య ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేరు కూడా వినిపిస్తోంది.

రేసులో పలువురు

సామాజిక సమీకరణల్లో భాగంగా బీసీలకు మరో అవకాశం ఇచ్చే అంశాన్నీ కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అధిష్ఠానంతో సన్నిహిత సంబంధాలున్న టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అంశాన్ని ఎజెండాగా చేసుకుని వెళుతున్న కాంగ్రెస్... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే పలు కీలక స్థానాల్లో ఆయా వర్గాల నేతలను నియమించిన నేపథ్యంలో ఈసారి రాజ్యసభకు అగ్రవర్ణాలకు చెందిన నాయకులను పంపుతారనే చర్చ కూడా జరుగుతోంది. ఇందులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కూడా ఇప్పటికే ఢిల్లీ పెద్దలను కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక, రైతు కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి కూడా తన సేవలకు గుర్తింపుగా పెద్దల సభకు పంపుతారని ఆశిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ పరిణామాల్లో అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉప రాష్ట్రపతిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తున్నా ఆయన రాజకీయ అడుగు వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. అయితే, ఆయన్ను ఒప్పించేందుకు రేవంత్‌రెడ్డి యత్నిస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇక, మరో ట్విస్ట్ ఏమిటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ పేరు కూడా రాజ్యసభ రేసులో వినిపిస్తోంది. మంత్రిగా అజహరుద్దీన్ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ఆయన ఎమ్మెల్సీ లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ, ఆయనను ఎమ్మెల్సీగా నియమించే విషయం ఇప్పటివరకు ఎటూ తేలలేదు. ఈ నేపథ్యంలో అవసరమైతే మహేశ్‌గౌడ్‌ను రాజ్యసభకు పంపి, ఆయన స్థానంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అజహరుద్దీన్‌ను ఎంపిక చేసే అవకాశాలను కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం



# నీటి హక్కులపై
# రాజీ ప్రసక్తే లేదు

రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. “కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం“ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భూ సేకరణకూ నిధుల కొరత

దేవాదుల ప్రాజెక్టును 2001లో నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబు మొదలు పెట్టారు. నాటి నుంచి నేటి వరకు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూసేకరణకు నిధులు ఇవ్వడానికీ వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్లు అప్పుల భారం ఉంది. 70-80 శాతం పనులైన నిర్మాణాల పూర్తికీ నిధుల కొరత ఉంది. రాబోయే రెండేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధితో, ప్రజలకు భరోసా ఇవ్వడానికి మంత్రులతో కలిసి ఇక్కడికి వచ్చి సమీక్షించాం. భూసేకరణ, నిర్మాణం, నిర్వహణకు అవసరమైన నిధులు సత్వరమే విడుదల చేస్తాం. 2001లో రూ.6 వేల కోట్లతో ప్రారంభమైన దేవాదుల అంచనాలు రూ.18,500 కోట్లకు పెంచితే తప్ప పూర్తికాదని అధికారులు చెబుతున్నారు. సవరించిన అంచనాలను మంత్రివర్గ సమావేశంలో ఆమోదింపచేసుకోవాలని ఆదేశిస్తున్నా.

# ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**పోలవరం ఫిబ్రవరి 24 ( శ్రీచక్ర):** విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటు స్పోర్ట్స్ మీట్ కు సభాపతి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానున్నదని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. అలాగే 156 మంది శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఈ క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి స్పీకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. అనంతరం కొంత సేపు ఆయనతో ముచ్చటించటం జరిగిందని ఆమె తెలియజేశారు..

# దారి దోపిడీ కేసులో బంగారు పేట వాసి అరెస్ట్

## కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహ



**కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర):** ఈ నెల 7 వ తేదీన కర్నూల్ 1 టౌన్ ప్రాంతం గడ్డ స్ట్రీట్ లో నివాసముండే షైక్ ఖలీల్ బాషా అను వ్యక్తి కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని సంపత్ నగర్ లో ఉన్న తన కార్పెంటర్ షాపులో పని చేస్తూ, పని ముగుంచుకొని రాత్రి గడ్డ స్ట్రీట్ లోని వారి ఇంటికి వెళ్లే మార్గంలో తన హీరో ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ నెంబర్ ఞూ21ఞూఖ 6496 పై ఐరా హాస్పిటల్ నుండి పాత ఈద్గా వైపుగా వెళ్తున్న సమయంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి తన మోటార్ సైకిల్ కి అడ్డు వచ్చి డబ్బులు అడిగి, ఇవ్వనందున అతన్ని కొట్టి, తన వద్ద ఉన్న రియల్ మీ స్మార్ట్ ఫోన్ ను మరియు తన మోటార్ సైకిల్ ను ఎత్తుకెళ్లిపోయాడన్న ఫిర్యాదుపై 4 వ టౌన్ పోలీస్ స్టేషన్ నందు దోపిడీ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా దొంగలించ బడిన మోటార్ సైకిల్ యొక్క ఆచూకి ని కనుగొని సదరు మోటార్ సైకిల్ ని మరియు రియల్ మీ స్మార్ట్ ఫోన్ ను దొంగలించుకుపోయిన బంగారుపేటకి చెందిన నిందితుడు గిడ్డయ్యని కోడుమూరు రోడ్ లోని రిలయన్స్ మార్ట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం అరెస్ట్ చేసి, దొంగలించబడిన మోటార్ సైకిల్ ని, స్మార్ట్ ఫోన్ ని అతని వద్ద స్వాదీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని సీఐ విక్రమసింహా తెలిపారు.

# పొగాకు రైతులను పరామర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





**ఓర్వకల్, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర):** పాణ్యం నియోజకవర్గం పరిధిలోని ఓర్వకల్లు ఐటీసీ కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. సి ఆర్ పేరుతో పొగాకు బెళ్ళు తిరస్కరణపై రైతుల ఆగ్రహం ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులతో కలిసి కొనుగోలు ప్రక్రియను కాటసాని రామభూపాల్ రెడ్డి సమీక్షించారు. ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేసి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి తగిన రేటు కల్పించాలని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు పొగాకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమనాయునిపల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





**అవుకు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అవుకు మండలం, కొండమనాయుని పల్లె గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీమద్రామాయణంపై జయదేవానంద స్వామి ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు శనివారం వరకు ప్రతిరోజు భజనలు, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. శివారెడ్డి, ఆకుల విశ్వనాధరెడ్డి, ఆకుల, నాగిరెడ్డి, బోర్వెల్ శివారెడ్డి, నలుబోలు మల్లారెడ్డి, బోయ జయమ్మ, మోహనరెడ్డి, ఎద్దుల సుబ్బ రాయుడు, గొల్ల వెంకటప్ప, చాకలి కొత్తన్న, గొల్ల శివరాం, పూజారి గురువయ్య, యల్లాల నాగలక్ష్మి, కోనేటి సుబ్బమ్మ, బోయ శేషమ్మ, మంగలి వెంకటప్ప, యర్రగొల్ల రాజశేఖర్, బోయ దస్తగిరి, ఆకుల లక్ష్మి దేవమ్మ, ఆదిలక్ష్మి, మారేమాడుగుల లక్ష్మిదేవి, యర్రగొల్ల లక్ష్మిదేవి, పెట్నికోట నీలాకంటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవాలు ప్రారంభం





**జీలుగుమిల్లి ఫిబ్రవరి 24 ( శ్రీ చక్ర)** :జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి దేవస్థానం లో 69వ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు సంప్రదాయ పూర్ణకుంభ స్వాగతం పలికారు. గరగ నృత్యాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి కృష్ణయ్య, చిర్రి శ్రీనివాస్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,తోట బాలు,తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కక్కిరాల రవికుమార్, కొండపల్లి దుర్గాప్రసాద్, కొండపల్లి వీర్రాజు, ఎన్.సత్యం, గద్దె సుబ్రమణ్యం, చిర్రి నాగరాజు, రాపాక రాజేష్, సాదు చెన్నారావు, కక్కిరాల అప్పారావు, మాతంశెట్టి కిషోర్, కక్కిరాల రాము, కోరుకొండ సూరిబాబు, నారద నరేంద్ర, ఉలవల శివ, కోల మధు, సిహెచ్ శేఖర్, పి.జయబాబు, గంధం పద్మారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, బొలగాని అఖిల్, ఉండవల్లి కిరణ్ కుమార్, కక్కిరాల మురళి, ఉలవల వెంకటేశ్వరరావు, పాలోజి దుర్గప్రసాద్, మైలవరపు రాము, పెట్టూరి రాంబాబు, సిహెచ్ అశోక్ కుమార్, కుంజా ప్రేమ్ కుమార్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత తస్మాస్ జాగ్రత్త దళారులకు డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావ్

## లిపోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే

## ప్రభుత్వ , ప్రవేట్ ఉద్యోగాలు

## లికర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర):** ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొందరు వ్యక్తులు నిరుద్యోగ యువత నుండి డబ్బులు తీసుకొని మోసాలు చేస్తున్నారనే ఫిర్యాదులు ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుతున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగాలు, కోర్టులో ఉద్యోగాలు , స్టాఫ్ నర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, సాఫ్ట్ వేర్ జాబ్స్ , బ్యాంకులలో ఉద్యోగాలు, పుడ్ కార్పోరేషన్ విద్యుత్ శాఖ , అగ్రికల్చర్ , రెవిన్యూ శాఖ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో జూనియర్ అసిస్టెంట్ , కంప్యూటర్ ఆపరేటర్ , క్లర్క్ అంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి యువత మోసపోతూనే ఉన్నారన్నారు . అమాయకులను లక్ష్యంగా ఎంచుకుని కొందరు మోసాలకు పాల్పడుతున్న నటువంటి సంఘటనలపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించే వారికి ఇంకా డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఎక్కడైనా, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వారి సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్ లలో లేదా డయల్ 112 కు గాని లేదా డయల్ 100 కు గాని ముందుగానే ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం పోటీ పరీక్షలు మరియు ప్రతిభ ఆధారంగానే లభిస్తాయని , ఎవరైనా మధ్యవర్తులు డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడం పూర్తిగా మోసపూరితమన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా అర్హతలు, నైపుణ్యాలు మరియు ఎంపిక విధానాల ప్రకారమే నియామకాలు జరుగుతాయన్నారు. యువతమోసపోవద్దని హెచ్చరించారు.లికర్నూలు ఎస్పీ ప్రజలకు సూచనలులి ఉద్యోగాల పేరుతో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దు. అధికారిక నోటిఫికేషన్లు మాత్రమే నమ్మాలి. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేయాలి. యువత తమ ప్రతిభపై నమ్మకం ఉంచుకుని కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, మోసగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు, జిల్లా ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు జిల్లా జైలును పరిశీలించిన బోర్డ్ ఆఫ్ విజిటర్ బృందం





**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 24 (శ్రీ చక్ర ):** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందం మంగళవారం పంచలింగాలలోని కర్నూలు జిల్లా కారాగారంను పరిశీలించిశీది. ఈ బృందంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కామర్ మరియు జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరాలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజన వసతులు, బ్యారెకుల పరిస్థితి పరిశుభ్రత, జైలు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, జైలు కిచెన్ మొదలగు వాటిని పరిశీలించారు. అధికారులు స్వయంగా ఖైదీల భోజనాన్ని రుచి చూసి నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకాలు చేశారు. జైలు ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత, క్రమశిక్షణపై బోర్డు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలులో ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్, క్లినిక్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిడబ్ల్యుడి విజయరాజు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, జిల్లా ఇండస్ట్రీస్ ఆఫీసర్ అశోక్ కుమార్, డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ఎ యల్ యస్ సి ఓ సురేంద్ర ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది సులోచన ఖైదీలు పాల్గొన్నారు.

# విద్యార్థిని హీనాకు మెరుగైన వైద్యం అందించాలి

## న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి




**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 24 (శ్రీ చక్ర ):** గాయపడిన విద్యార్థిని ఎస్. హీనాకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ డాక్టర్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశించారు. మంగళవారం కర్నూలులోని బండిమిట్ట ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న షేక్. హీనా అనే విద్యార్థినికి నిప్పు అంటు కొని గాయాలైన సంఘటన గురించి పాఠశాల అధ్యాపకులను విద్యార్థులను న్యాయమూర్తి విచారించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి వెళ్లి గాయపడిన హీనాను మరియు వారి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం మాధవి నగర్ నారాయణ హైస్కూల్ లో తరగతి గదిలో సీలింగ్ ఫ్యాన్ ఉడి విద్యార్థులపై పడిన ఘటనపై అక్కడికి వెళ్లి విద్యార్థులను పాఠశాల అధ్యాపకులను విచారించారు. గాయపడిన సాయిచరణ్ సహచర విద్యార్థులను పరామర్శించారు. ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే ఉచితంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్కూలు యాజమాన్యంను ఆదేశించారు.

# కమనీయం శ్రీ రాఘవేంద్రస్వామి జన్మదిన వేడుకలు

## బృందావనానికి విశేష క్షీరాభి షేకం

## స్వర్ణ రథోత్సవంపై ఊరేగిన రాఘవేంద్రులు












**మంత్రాలయం, ఫిబ్రవరి 24,(శ్రీచక్ర)** : పవిత్ర తుంగాతీరంలో ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయంలో వెలసిన జగద్గురువు గురుసార్వభౌములు శ్రీ రాఘవేంద్ర స్వామి 431 జన్మదిన వేడుకలు కమనీయంగా జరిగాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభోవత్సవాల్లో భాగంగా పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని స్వామి మూల బృందావనికి విశేష క్షీరాభి షేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి స్వర్ణ కవచ ప్రతిమను నవరత్న రథోత్సవంలో ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్త జన వాహిని మధ్య మేళ తాళాలు, భక్తుల కోలాటాలు, నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రాకారంలో తమిళనాడుకు చెందిన వందలాది మంది సంగీత కారులచే నాదస్వర బృందం వారిచేత శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తి కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహోపాధ్యాయ డాక్టర్ రాజా యస్ గిరియాచార్యులు, మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపీ నరసింహా మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డి జయతీర్థాచార్, మఠం పండితులు, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ మజ్దూర్ యూనియన్ కమిటీ ఎన్నిక



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి, 24 (శ్రీ చక్ర):-** ఎమ్మిగనూర్ ఆర్.టీ.సి. డిపోలలో ఎలక్ట్రిక్ బస్సులు పినాకిల్ సంస్థ ద్వారా నిర్వహించాలని, అందులో నాలుగు డిపోల షెడ్యూల్ మరియు సిబ్బందిని ట్రాన్స్ఫర్ చేసి అటువంటి డిపోలను పూర్తిస్థాయిలో ఎత్తివేసి ప్రైవేటు వారికి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ సెంట్రల్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం మేరకు 24వ తేదీన మంగళవారం ఎమ్మిగనూరు డిపో నందు ఉదయం 5 గంటల మొదటి డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జీ లను ధరించి డ్యూటీ లకు హాజరవడం జరిగినది. ఉదయం 11 గంటలకు డిపో ఎదురుగా గేట్ మీటింగ్ లో పాల్గొన్న చీవీఖూ ఎమ్మిగనూరు డిపో సభ్యులు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ 12 డిపోలలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి పినాకిల్ సంస్థకు అప్పజెప్పి ప్రైవేటు సంస్థ ద్వారా ఏపీఎస్ఆర్టీసీలో నడపాలని ఆలోచనను మానుకోవాలని, ఉన్న డిపోలను ప్రైవేటు వారికి దారా దత్తం చేయు విధానం ఆపాలని ఇప్పటికే మన సంస్థలో ఆన్ కాల్ డ్రైవర్ల వ్యవస్థను నడుపుతున్న విషయంపై నేషనల్ మజ్ద్ యూనిటీ అసోసియేషన్ ఆన్ కాల్ డ్రైవర్లను రెగ్యులర్ చేస్తూ ఎలక్ట్రికల్ బస్సులను గవర్నమెంట్ ద్వారా కొ నీ ఏపీఎస్ఆర్టీసీ ద్వారా నడపాలని కోరారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని ఉన్న ఉద్యోగులకు మనుగడ ఉండదని ఉద్యోగ భద్రత ఉండదని గేట్ మీటింగ్లో ముస్తాక్ అహ్మద్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ ఎన్ పి ఎం సాహెబ్ , రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ సురేష్ బాబు, డి. ఎం. బాషా ఏ.మంజుల ,వై . నీలకంఠ, ఎన్డీగిరి, ఎంఎల్ రెడ్డి, బజారప్ప, తిమ్మప్ప ,బాలరాజు, మునిస్వామి, ప్రసాద్, ఓంకార్, శ్రీనివాసులు, కే ఏ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!



సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

**ఆయన రాకపోతే అంతమే**

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట వ ు ం ద ు క ు జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్యాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

**నెలకో సూర్యుడు**

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ర్పసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

**సీతమ్మ మనసుకు మందు**

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

**సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం**

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

**అక్షయ మూర్తి**

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

**ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్**
**జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్**

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ా% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ా% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

**తేజోమయం ఆదిత్య హృదయం**

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాంల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ా% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ా% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.

# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..**

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

**చర్మ సమస్యలకు..**

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

# జస్ట్ కలబందేగా అనుకునేరు.. ఇది వేసవిలో ఓ వరం లాంటిది.. అమేజింగ్ బెనిఫిట్స్..



చిన్న చిన్న గాయాలను నయం చేయడంలో కూడా కలబంద ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని పసుపుతో కలిపి పూయాలి.. ఎందుకంటే ఇది మీ గాయాన్ని ఇన్ఫెక్షన్ నుండి కూడా కాపాడుతుంది. నిజానికి, పసుపులో క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. అయితే కలబంద.. కలబంద అనేది ఇళ్లలో సులభంగా లభించే మొక్క.. కలబందలో అనేక యాంటీఆక్సిడెంట్లు, శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. కలబందలో శక్తివంతమైన సమ్మేళనాలు సమృద్ధిగా ఉండటం వలన.. శరీరానికి దాని ప్రయోజనాలు అద్భుతంగా లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కలబంద చల్లదనాన్ని అందిస్తుంది.. కాబట్టి వేసవిలో ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంటి నివారణగా ఉపయోగించడమే కాకుండా, అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో కూడా కలబంద చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీరు దీనిని వడదెబ్బకు చికిత్స చేయడానికి, గజిబిజిగా ఉండే జుట్టును మృదువుగా, ఆరోగ్యంగా చేయడానికి, దంత ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మొదలైన వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. కలబందను చర్మం, జుట్టు కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. దీనితో పాటు మీరు దీనిని కూడా తినవచ్చు. కలబంద రుచి చాలా చేదుగా ఉన్నప్పటికీ, దాని వినియోగం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. కలబందను మీరు ఎన్ని విధాలుగా ఉపయోగించవచ్చు.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.

### అలోవెరాతో కాలిన గాయాల నుంచి ఉపశమనం..

ఇంట్లో పనిచేసేటప్పుడు మీరు కొద్దిగా కాలినట్లయితే, కలబంద మంట నుండి ఉపశమనం పొందడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం, కలబంద ఆకును మొక్క నుండి వేరు చేసిన తర్వాత, దానిని బాగా కడిగి, మధ్యలో నుంచి కత్తిరించండి. జెల్ వైపు పైకి ఉండేలా కాలిన గాయం మీద ఉంచండి. ఇది తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది మరియు బొబ్బలను కూడా నివారిస్తుంది.

### గాయాలను నయం చేస్తుంది

చిన్న చిన్న గాయాలను నయం చేయడంలో కూడా కలబంద ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని పసుపుతో కలిపి పూయాలి.. ఎందుకంటే ఇది మీ గాయాన్ని ఇన్ఫెక్షన్ నుండి కూడా కాపాడుతుంది. నిజానికి, పసుపులో క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. అయితే కలబంద చర్మాన్ని నయం చేయడంలో సహాయపడుతుంది.

### కలబంద రసం త్రాగండి

కలబంద రసం అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. దీని రసం మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల రక్తంలో చక్కెరను కూడా తగ్గిస్తుంది. ఇది చర్మాన్ని సహజంగా ప్రకాశవంతంగా, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దీనితో పాటు, ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అయితే, ఇంట్లో కలబంద రసం తయారు చేసి తాగకండి, దానిద్వారా కొన్ని ప్రమాదాలు ఉండవచ్చు. మీరు ఏదైనా మంచి బ్రాండ్ నుండి కలబంద రసాన్ని కొనుగోలు చేయవచ్చు. రోజూ కలబంద రసం తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం కూడా ముఖ్యం.


### నొప్పిని తగ్గిస్తుంది.


మీ కాలు లేదా చేతిలో చిన్న గాయం అయితే, అంటే కండరాలలో నొప్పి.. వాపు మాత్రమే ఉంటే, కలబంద ఆకులపై ఆవ నూనెను రాసి, వాటిని కొద్దిగా వేడి చేసి, ప్రభావిత ప్రాంతంపై అప్లై చేసి, ఆపై కట్టు కట్టండి. ఇది చాలా ఉపశమనం ఇస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది.


### నోటి ఆరోగ్యానికి కలబంద వాడకం


చిగుళ్ల వాపు, నోటి కుళ్ళు, దుర్వాసనను తగ్గించడంలో కూడా కలబంద సహాయపడుతుంది. మీ దంతాలను శుభ్రం చేయడానికి దీనిని టూత్‌పేస్ట్‌గా ఉపయోగించడం వల్ల తాజాదనాన్ని కాపాడుకోవడానికి, మీ దంతాలను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. దీనితో పాటు, గోరువెచ్చని నీటిలో కలిపి మౌత్ వాష్ గా ఉపయోగించడం వల్ల చిగుళ్ల ఇన్ఫెక్షన్ నివారించడంలో సహాయపడుతుంది.

# జూన్‌లో సందర్శించడానికి బెస్ట్ టూరిస్ట్ ప్లేసెస్ ఇవే!











జూన్ నెలలో కాస్త ఎండలు కూడా తగ్గుతాయి. అయితే ఈ నెలలో సరదాగా మీ పిల్లలు లేదా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో ఎక్కడికైనా టూర్ వెళ్లాం అని ఆలోచిస్తున్నారా. అయితే మీకోసమే అద్భుతమైన సమాచారం. వేసవి సెలవులను ఎంజాయ్ చేయానికి వెళ్లాలి అనుకుంటే ఈ ప్లేసెస్ చాలా బెస్ట్ అంట. అక్కడి ప్రకృతి సౌందర్యానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోవాల్సిందేనంట. ఇంతకీ ఆ ప్లేసెస్ ఏవి అంటే? ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి. ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి.

1 / 5

అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి. అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి.

2 / 5

మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు. మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు.

3 / 5

భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది.

4 / 5

సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది. సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది.

# ఈ సమస్యలు ఉన్నవారు పొరపాటున కూడా దొండకాయ జోలికి వెళ్లకండి.. ఎంత డేంజరో



దొండకాయ ఒక పోషకమైన కూరగాయ. దీనిలో ఫైబర్, వివిధ రకాల విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. అయితే, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దొండకాయను తినకూడదు. అలా తినడం వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఉన్న సమస్యలను రెట్టింపు చేయవచ్చు. మరి ఇంతకీ ఎవరు దొండకాయకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. దొండకాయలో ఫైబర్, విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు శరీరం యొక్క వివిధ విధులకు తోడ్పడతాయి. అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు కొన్ని ప్రత్యేక కారణాల వల్ల దొండకాయను ఆహారంలో చేర్చుకోకూడదు.

### దొండకాయ తినకూడని వ్యక్తులు:

**రక్తపోటు ఉన్నవారు..**

దొండకాయ రక్తపోటును తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ, తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు ఎక్కువగా దొండకాయ తింటే వారి రక్తపోటు మరింత తగ్గే ప్రమాదం ఉంది. దీనివల్ల నీరసం, మూర్ఛ, తలనొప్పి, అలసట వంటి సమస్యలు కలగవచ్చు. కాబట్టి, తక్కువ బీపీ ఉన్నవారు దొండకాయను మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా మానేయడం మంచిది.

### అలెర్జీ సమస్యలు ఉన్నవారు:

చాలా మందికి చర్మ సంబంధిత లేదా శ్వాసకోశ సంబంధిత అలెర్జీలు ఉంటాయి. ఇలాంటి వారు దొండకాయ తింటే ప్రతిచర్యలు వచ్చే అవకాశం ఉంది. దొండకాయ తినడం వల్ల వికారం, వాంతులు, చర్మంపై దురద, మంట, వాపు వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొందరికి శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల, అలెర్జీ సమస్యలు ఉన్నవారు దొండకాయకు దూరంగా ఉండటం సురక్షితం.

### శస్త్రచికిత్స చేయించుకునేవారు:

ఎవరైనా శస్త్రచికిత్స చేయించుకోబోతున్నట్లయితే, ఆ సమయంలో లేదా ఆపరేషన్‌కు కొన్ని రోజుల ముందు దొండకాయ తినకూడదు. దొండకాయ రక్తంలోని చక్కెర స్థాయిని తగ్గించే అవకాశం ఉంది. ఇది శస్త్రచికిత్స సమయంలో సమస్యలు సృష్టించవచ్చు. వైద్యులు కూడా ఆపరేషన్‌కు కనీసం ఒకటి లేదా రెండు వారాల ముందు దొండకాయ తినడం మానేయమని సూచిస్తారు.


### గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు:

గర్భధారణ సమయంలో దొండకాయలు తినడం గురించి నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, వీరు పరిమిత పరిమాణంలో తింటే కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చు. కానీ ఎక్కువగా తింటే మాత్రం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పాలిచ్చే తల్లులు కూడా దొండకాయను ఎక్కువగా తీసుకోకూడదు. ఇది పిల్లలకు జీర్ణ సంబంధిత సమస్యలను కలిగించవచ్చు. కాబట్టి, ఈ సమయంలో దొండకాయ తినే విషయంలో జాగ్రత్త వహించడం ముఖ్యం.

### డయాబెటిస్ ఉన్నవారు:

డయాబెటిస్ ఉన్నవారు సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే దొండకాయను తినవచ్చు. కానీ, ఒకవేళ రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటే దొండకాయ తినడం మంచిది కాదు. దొండకాయ రక్తంలోని చక్కెర స్థాయిలను మరింత తగ్గిస్తుంది. దీనివల్ల నీరసం, కళ్లు తిరగడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, తక్కువ షుగర్ ఉన్నవారు దొండకాయను తినే ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# సోలోగా.. సేఫ్టీగా!



'సోలో ట్రావెలింగ్'పై అతివలు ఆసక్తి చూపుతున్నారు. ప్రశాంతంగా గడిపిరావడానికి ప్రయాణాలను ఆశ్రయిస్తున్నారు. మానసిక ఒత్తిడి తగ్గేందుకూ.. 'ట్రావెలింగ్'ను మించిన మందులేదని చెబుతున్నారు. అయితే, సరైన అవగాహన లేక.. ఒంటరి ప్రయాణికులు కొందరు ఇబ్బంది పడుతున్నారు. సోలో ట్రావెలింగ్ సేఫ్టీగా సాగాలంటే.. కింది సూచనలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. సోలో ట్రావెల్ చేద్దామనుకుంటే.. తక్కువ లగేజీతో మొదలుపెట్టండి. ఎందుకంటే, ఈ ప్రయాణమంతా మీ లగేజీని మీరే మోయాల్సి వస్తుంది. అందుకే, మీ వెంట ఎన్ని తక్కువ వస్తువులు ఉంటే.. అంతమంచిది. అంతేకాదు.. పొరపాటున మర్చిపోయినా.. దొంగతనానికి గురైనా మీరు ఎక్కువగా నష్టపోరు కూడా! సూట్‌కేసులకు బదులుగా.. బ్యాక్‌ప్యాక్‌ను తీసుకెళ్లండి. బడ్జెట్, సేఫ్టీ సమస్య కాకుండా ఉండాలంటే.. హొటల్స్‌కు బదులుగా, హాస్టళ్లలో చెక్ ఇన్ అవ్వండి. ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రావెలింగ్ హాస్టళ్లలో తక్కువ ధరలోనే మంచి సేఫ్టీతో కూడిన హాస్పిటాలిటీ లభిస్తుంది. అంతేకాదు.. మీలాగే ఒంటరిగా ప్రయాణించే ఎంతోమంది మహిళలు అక్కడ తారసపడతారు. అలాంటివాళ్లతో కనెక్ట్ అవ్వండి. కలిసి ప్రయాణాలను కొనసాగించండి. కొత్త ప్రదేశాలను సందర్శించినప్పుడు.. మొదటిరోజే మొత్తం తిరిగేయాలని అనుకోవద్దు. ఆయా ప్రదేశాల్లో సర్దుకోవడానికి మీ శరీరానికి కాస్త సమయం ఇవ్వండి. సిమ్లాను సందర్శించిన వెంటనే రాజస్థాన్‌లో వాలిపోయి.. అదేరోజు అక్కడి ఎడారుల్లో విహరిద్దామంటే కుదరదు. మంచుకొండలకు అలవాటైన మీ శరీరం.. ఎడారి ఎండలను తట్టుకోవాలంటే కనీసం ఒక్కరోజైనా పడుతుంది. అలాగే.. ప్రయాణాల వల్ల శరీరం కూడా అలసిపోతుంది.

# జుట్టు రాలిపోయి.. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నారా.. మీ బాడీలో ఈ లోపం ఉన్నట్టే..



ఆరోగ్యకరమైన జీవితానికి పోషకాహారం పునాది. మనం తీసుకునే ఆహారంలో సరైన మొత్తంలో పోషకాలు ఉండటం చాలా ముఖ్యం. వీటిలో ప్రోటీన్ ఒక కీలకమైన పోషకం. ఇది మన శరీరానికి ఎంతో అవసరం. కణాల నిర్మాణం నుండి రోగనిరోధక శక్తిని పెంపొందించడం వరకు ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. దురదృష్టవశాత్తు, చాలా మంది ఆహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోలేకపోతున్నారు. సరైన మోతాదులో ప్రోటీన్ లేకపోతే మన శరీరం అనేక అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రోటీన్ లోపం వల్ల శరీరం ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతుంది, ఒకవేళ ఈ లోపాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి అనే విషయాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ప్రోటీన్ లోపం మన శరీరంపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుంది. మనం ప్రతిరోజూ తినే ఆహారంలో ఉండే ప్రోటీన్ మన శరీరానికి శక్తిని అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఒకవేళ మనం తీసుకునే ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే, మీరు క్రమంగా బలహీనంగా తయారవుతారు. చిన్నపాటి పనులు చేసినా కూడా త్వరగా అలసటకు గురవుతారు. శక్తి లేకపోవడం వల్ల రోజువారీ కార్యకలాపాలు కూడా కష్టంగా అనిపిస్తాయి. ప్రోటీన్ లోపం కేవలం కండరాల బలహీనతకు మాత్రమే కాకుండా ఎముకల ఆరోగ్యానికి కూడా హానికరం. ప్రోటీన్ ఎముకల సాంద్రతను కాపాడటానికి సహాయపడుతుంది. తగినంత ప్రోటీన్ లేకపోతే ఎముకలు బలహీనమవుతాయి. దీనివల్ల చిన్నపాటి గాయాలకే లేదా ఒత్తిడికే ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఉంది. వృద్ధుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది.

### జుట్టు రాలడం, చర్మ సమస్యలు

ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే జుట్టు ఎక్కువగా రాలిపోవడం ఒక సాధారణ సమస్య. ప్రోటీన్ జుట్టు నిర్మాణానికి అవసరమైన కెరాటిన్‌ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ప్రోటీన్ లోపం వల్ల జుట్టు బలహీనంగా మారుతుంది, నిస్తేజంగా కనిపిస్తుంది సులభంగా విరిగిపోతుంది. చర్మ ఆరోగ్యం కూడా ప్రోటీన్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రోటీన్ చర్మ కణాల మరమ్మత్తు కొత్త కణాల ఉత్పత్తికి అవసరం. తగినంత ప్రోటీన్ లేకపోతే చర్మం పొడిబారుతుంది, నిర్జీవంగా మారుతుంది మరియు వివిధ రకాల చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. గాయాలు కూడా త్వరగా మానవు. శరీరానికి తగినంత ప్రోటీన్ లేకపోతే రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుంది. ప్రోటీన్ యాంటీబాడీస్ ఉత్పత్తికి అవసరం, ఇవి ఇన్ఫెక్షన్లు వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటే శరీరం ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం పెరుగుతుంది తరచూ అనారోగ్యాల బారిన పడతారు.

### పిల్లల్లో ఎదుగుదల మందగించడం

పిల్లల సరైన ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. ఇది కండరాలు, ఎముకలు ఇతర కణజాలాల నిర్మాణానికి సహాయపడుతుంది. పిల్లల ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే వారి ఎదుగుదల మందగిస్తుంది. వారు వయస్సుకు తగ్గట్టుగా ఎత్తు మరియు బరువు పెరగరు. అంతేకాకుండా, వారి మానసిక అభివృద్ధి కూడా ప్రభావితం కావచ్చు.


### బరువు తగ్గడం, వాపులు, నొప్పులు

ప్రోటీన్ లోపం వల్ల కొందరు వ్యక్తులు విపరీతంగా బరువు తగ్గిపోతారు. ప్రోటీన్ శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలను అందిస్తుంది, ఇవి కండరాల నిర్మాణానికి మరియు నిర్వహణకు ముఖ్యమైనవి. ప్రోటీన్ లోపం కండరాల క్షీణతకు దారితీస్తుంది. ప్రోటీన్ మన శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడటానికి కూడా సహాయపడుతుంది. తగినంత ప్రోటీన్ తీసుకోకపోతే శరీర కణజాలాలలో ద్రవం పేరుకుపోతుంది. దీనివల్ల కాళ్లు, చేతులు, పొట్ట మరియు ఇతర భాగాలలో వాపు వస్తుంది. ఈ వాపుల వల్ల నొప్పులు కూడా వస్తాయి.

### మరిన్ని లక్షణాలు కూడా కనిపిస్తాయి:


గోళ్లు బలహీనంగా మారడం, సులభంగా విరిగిపోవడం.
చర్మం నిస్తేజంగా మారడం.
నిరంతరం అలసట, బలహీనత.
ఏకాగ్రత కుదరకపోవడం.
మూడ్ స్వింగ్స్, చిరాకు.
చిన్న గాయాలు కూడా ఆలస్యంగా మానడం.

# ఎర్ర రక్త కణాలు పెరగాలంటే టాబ్లెట్లే కాదు.. ఈ నాచురల్ ఫుడ్స్ కూడా ట్రై చేయండి..!



మన శరీరంలో రక్తప్రసరణ సజావుగా కొనసాగాలంటే ఎర్ర రక్త కణాలు బాగా పని చేయాలి. ఇవి ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తాయి. అయితే కొన్ని పోషకాలు తక్కువైతే ఈ కణాల ఉత్పత్తి తక్కువవుతుంది. ఈ పరిస్థితిని అనేమియా అంటారు. నీరసం, గుండె దడ, బలహీనంగా ఉండటం అనేమియా వచ్చినప్పుడు కనిపిస్తాయి. ఇది ఐరన్ తక్కువగా ఉండటం వల్ల వస్తుంది. దీన్ని తగ్గించాలంటే పోషకాలున్న మంచి ఆహారం తీసుకోవాలి శరీరానికి హిమోగ్లోబిన్ తయారవ్వడానికి ఐరన్ చాలా అవసరం. ఇది తక్కువగా ఉంటే ఎర్ర రక్త కణాలు తక్కువగా తయారవుతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. సహజంగా లభించే కొన్ని ఐరన్ కలిగిన ఆహారాలు తోటకూర, పొన్నగంటి కూర, గోంగూర వంటి ఆకుకూరలు, మటన్, లివర్ వంటి మాంసాహార పదార్థాలు, శెనగలు, మినపప్పు, బీన్స్ లాంటి పప్పులు, ఖర్జూరం, ఎండు ద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్. ఈ పదార్థాలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తహీనతకు మంచి పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా నిమ్మకాయ, ముసంబి, ఉసిరికాయ లాంటి పండ్లలో ఉండే విటమిన్ సి సహాయంతో ఐరన్ శరీరంలో వేగంగా గ్రహించబడుతుంది. ఫోలేట్ కూడా మన శరీరానికి చాలా అవసరం. ఇది బి గ్రూప్ విటమిన్లలో ఒకటి. కొత్త ఎర్ర రక్త కణాలు తయారవ్వడానికి ఇది సహాయపడుతుంది. శరీరంలో ఫోలేట్ సరైన స్థాయిలో లేకపోతే రక్తహీనత వచ్చే అవకాశం ఉంది. బీట్ రూట్, పాలకూర, అరటికాయ, బఠాణీలు, పప్పులు, డ్రైఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాలలో ఫోలేట్ ఎక్కువగా లభిస్తుంది. ఒకవేళ మీ శరీరంలో ఫోలేట్ తక్కువగా ఉంటే.. వైద్యుల సూచన మేరకు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు కూడా తీసుకోవచ్చు. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాలు ఎదగడానికి చాలా అవసరం. ఇది శరీరంలోని కణాలు సక్రమంగా పనిచేయడానికి కూడా తోడ్పడుతుంది. ఒకవేళ శరీరంలో బి12 తక్కువగా ఉంటే రక్తహీనత ఏర్పడటమే కాకుండా మెదడు పనితీరు కూడా దెబ్బతింటుంది. ఈ విటమిన్‌ను పొందడానికి గుడ్డు, పాల పదార్థాలు, చేపలు, చికెన్ వంటి ఆహారాలు తీసుకోవాలి. మాంసాహారం తీసుకోని వారికి బి12 లోపం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి వారు డాక్టర్ సలహా మేరకు బి12 సప్లిమెంట్స్ తీసుకోవడం మంచిది. ఆకుకూరలు, పచ్చని కూరగాయలు, బీన్స్ లాంటివి తినడం వల్ల శరీరానికి కావలసిన ఐరన్, ఫోలేట్, బి12 వంటి పోషకాలు అందుతాయి. వీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు శరీరాన్ని బలంగా ఉంచుతాయి. దీంతో ఎర్ర రక్త కణాలు సహజంగా పెరుగుతాయి. రక్తహీనత అనేది చిన్న సమస్య కాదని గుర్తుపెట్టుకోవాలి. ఇది గుండె, మెదడు, మిగతా శరీర భాగాల పని తీరు మీద ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఫుడ్ తీసుకోవాలి. ఐరన్, ఫోలేట్, బి12 లాంటి పోషకాలున్న తిండి తింటూ ఎర్ర రక్త కణాల సంఖ్యను నాచురల్‌గా పెంచుకోవచ్చు.

# ముఖేష్ అంబానీ, ఆదానీల అదృష్టాన్ని మార్చిన కాల్పుల విరమణ



మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ.. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం.

**ముఖేష్ అంబానీ సంపద ఎంత పెరిగింది?**

గత ఐదు పని దినాలలో ఆయన నికర విలువలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న %వి%99 బిలియన్లు కాగా, మే 16న అది %వి%105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది.

**అదానీ నికర విలువ కూడా పెరిగింది:**

మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ మే 9న %వి%74.4 బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలో కూడా చేరాడు. అతను ఇదే వేగంతో కదులుతూ ఉంటే, అతను 100 బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.

# పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులు పసిడి ప్రియులు. బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఎక్కువగా ఇష్టపడతారు. బంగారం నగలు అలంకారానికి, స్టేటస్ సిబంల్ గా మాత్రమే కాదు కరోనా తర్వాత పసిడి, వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ రోజు (మే 17వ తేదీ) శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. సిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 95 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 87 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో శనివారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ నగరంలో పసిడి ధర శుక్రవారం 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 ఉంది. ఈ రోజు 10 రూపాయలు పెరిగి 95140 లకు చేరుకుంది. మరోవైపు శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,200 లు ఉండగా.. 10 రూపాయల మేర పెరిగి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ సహా ప్రధాన నగరాల్లో కొనసాగుతున్నాయి.




**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..**


దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధర నిన్నటి కంటే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87360గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95290కు చేరుకుంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,210లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,140లకు చేరుకుంది.

**కృష్ణుడు ప్రతిష్టించిన లింగం.. షుగర్ వ్యాధిని నయం చేసే ఆలయం..**

**నేటి వెండి ధరలు**

బంగారం తర్వాత అధికంగా కొనుగోలు చేసే లోహం వెండి .. దీని ధరలు గత కొంత కాలంగా మెల్లగా దిగుతూ వస్తున్నాయి. ఈ రోజు కూడా కేజీకి రూ. 100 లు తగ్గి వెండి ధర రూ. 1,07,900లకు చేరుకుంది. పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

# ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలి? చాలా మందికి తెలియని విషయాలు ఇవే!



వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో.. మార్కెట్‌కి వెళ్లి ఏసీ కొనడం పెద్ద విషయం కాదు. కానీ మీ ఎయిర్ కండిషనర్ అవుట్‌డోర్ యూనిట్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేయబడిందనే దానిపై పనితీరు ఆధారపడి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. గదిని చల్లబరచడం కంప్రెసర్ చేతుల్లో ఉంటుంది. అందుకే మీరు కొత్త ఏసీని ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా లేదా ఇంటిని మార్చిన తర్వాత దాన్ని తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా కంప్రెసర్‌ను ఉంచే స్థలం సరిగ్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఏసీ కంప్రెసర్‌ను సరైన స్థానంలో ఉంచనట్లయితే అది చాలా నష్టాలను కలిగిస్తుంది. ఏసీ కంప్రెసర్‌ను తప్పుడు స్థానంలో ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే మొదటి ప్రతికూలత ఏమిటంటే కూలింగ్ సామర్థ్యం తగ్గవచ్చు. దీని అర్థం ఏసీ గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. వినియోగం పెరగడం వల్ల విద్యుత్ బిల్లు కూడా పెరగవచ్చు. ఇది మాత్రమే కాదు, ఏసీని తప్పు స్థానంలో ఉంచినట్లయితే ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే కంప్రెసర్ వేడెక్కే సమస్య ఉండవచ్చు.

**ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఉంచాలి?**

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో ఏసీ కంప్రెసర్‌ను అమర్చకూడదు. మీరు మీ ఇంట్లో స్ప్లిట్ ఏసీని ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇండోర్ యూనిట్ బయటి భాగం ఏ వైపు నుండి బయటకు వస్తుందో గమనించండి. ప్రత్యక్ష సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఏర్పాటు చేయకూడదు. మీ ఒక ప్రదేశంలో అమర్చబడినప్పటికీ సూర్యకాంతి నేరుగా ఏసీ కంప్రెసర్‌పై పడకుండా నీడను ఏర్పాటు చేసుకోండి.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న 1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, %చీ=×%లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది లేదా 1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.



# నమ్మలేని ఫీచర్స్‌తో రెండు బైక్స్ రిలీజ్ చేసిన టీవీఎస్.. వారే అసలు టార్గెట్..!




భారతదేశంలో ప్రజలు ఇటీవల కాలంలో మోటార్ బైక్స్ అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజారవాణా సౌకర్యాల కారణంగా ప్రతి ఇంటికి ఓ బైక్ గానీ, స్కూటర్ గానీ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్ కొనుగోలు ఆసక్తి చూపుతారు. ఈ తరహా బైక్స్‌ను టీవీఎస్ కంపెనీ లాంచ్ చేస్తూ ఉంటుంది. తాజాగా టీవీఎస్ ఎంట్రీ లెవల్ కమ్యూటర్ బైక్అయిన టీవీఎస్ స్పోర్ట్ బైక్ అప్‌డేట్ వెర్షన్ అయిన ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను లాంచ్ చేసింది. టీవీఎస్ కంపెనీ ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ బైక్ అయిన స్పోర్ట్ కు కొత్త అప్డేట్ ఇచ్చి 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ధర రూ.59,881 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ బైక్ డిజైన్ గురించి చెప్పాలంటే మోడల్ పెద్దగా మారలేదు. అయితే ఈఎస్ ప్లస్ అపడేట్ వెర్షన్ స్పోర్టియర్ గ్రాఫిక్స్‌తో పాటు కొత్త రంగు ఎంపికలతో ఆకట్టుకుంటుంది. గ్రే రెడ్, బ్లాక్ నియాన్ రంగులతో లాంచ్ చేసింది. "స్పోర్ట్" బ్రాండింగ్ వెనుక వైపు ప్యానెల్‌లో బోల్డ్ ఫాంట్లో స్పష్టంగా ఆకట్టుకుంటుంది. టీవీఎస్ స్పోర్ట్ ఇంజిన్‌ను 110 సీసీతోనే లాంచ్ చేసింది. అంటే 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్‌కు శక్తినివ్వడానికి సుపరిచితమైన 109.7 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో లాంచ్ చేశారు. అందువల్ల ఈ బైక్ 8 హెచ్‌పీ పవర్ అవుట్ పుట్‌తో పాటు 8.7 ఎన్ఎం పీక్ టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఓబీడీ-2బీ కంప్లైంట్, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ఫోర్ స్పీడ్ గేర్‌బాక్స్‌తో అనుసంధానం చేసి వస్తుంది. ఈ బైక్‌పై గంటకు 90 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్ సస్పెన్షన్ విధులను నిర్వహించేందుకు ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్లను అందిస్తుంది. ఈ బైక్ ట్యూబ్స్ టైర్లతో కూడిన 5-స్పోక్ అల్లాయ్ వీల్‌పై నడుస్తుంది. బ్రేకింగ్ విధుల కోసం ముందు, వెనుక డ్రమ్ బ్రేక్‌లను ఇచ్చారు. స్పోర్ట్ శ్రేణిలో ఇప్పుడు మూడు వేరియంట్లు ఉన్నాయి: సెల్ఫ్ స్టార్ట్ ఈఎస్, సెల్ఫ్ స్టార్ట్ ఎస్ ప్లస్, సెల్ఫ్ స్టార్ట్ ఈఎల్ఎస్. ఈ బైక్స్ ధరలు రూ. 59,881 నుంచి రూ. 71,785 వరకు ఉన్నాయి.

# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తి బలోపేతం.. డిఫెన్స్ బడ్జెట్ రూ.50 వేల కోట్లు!



ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి.. ఒక చెంపమీద కొడితే రెండు చెంపలు వాయించే కాలమిది. అందుకే మన చుట్టూ శత్రువులు పెరుగుతున్న నేపథ్యంలో దేనికైనా రెడీ అనేలా రక్షణ రంగాన్ని మరింత స్ట్రాంగ్ చేస్తోంది కేంద్రం. ఎలాంటి ఉపద్రవం ఎదురైనా.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తిని బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50 వేల కోట్లను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయి. ఈ 7 లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళు ,, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. 2025. 2026 సంవత్సరానికి కేంద్రం రక్షణ శాఖకు రికార్డు స్థాయిలో 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది

# ఈ 7 సీటర్స్ కారు ప్రియులకు గుడ్‌న్యూస్.. లక్ష రపాయల వరకు తగ్గింపు..!



రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో.. భారతదేశంలోని 7-సీట్ల కార్ల విభాగంలో మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ప్రీమియం కార్లు అప్‌గ్రేడ్ చేయబడిన మారుతి 6, కియా కారెన్స్ క్లావిస్. అతి తక్కువ ధర ఆధారంగా ఈ రెండు కార్లకు సవాలు విసరిన 7 సీట్ల కారు ఇప్పుడు లక్ష రూపాయలు తగ్గింది. దేశంలోనే అత్యంత చౌకైన 7 సీట్ల కారు రెనాల్ట్ ట్రైబర్. దీనిపై మే నెలలో రూ. లక్ష వరకు తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు, రెనాల్ట్ కిగర్, రెనాల్ట్ క్విడ్‌పై కూడా భారీ డిస్కౌంట్లు అందించబడుతున్నాయి.


**రెనాల్ట్ ట్రైబర్ పై డిస్కౌంట్:**

రెనాల్ట్ నుండి వచ్చిన ఈ సబ్-4 మీటర్ల 7-సీటర్ కారు 2024 తయారీ మోడల్‌పై కంపెనీ రూ. 1 లక్ష వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.50,000 నగదు తగ్గింపు, రూ. 40,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఇది కాకుండా 2025 లో తయారు చేసిన మోడల్‌పై కంపెనీ రూ. 50,000 నగదు తగ్గింపును ఇస్తోంది. ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. ఈ ధర ఎక్స్-షోరూమ్ ధర. రెనాల్ట్ ట్రైబర్ 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఇది 72 శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

**రెనాల్ట్ క్విడ్, రెనాల్ట్ కిగర్ పై ఆఫర్లు:**

మే నెలలో కంపెనీ అతి చిన్న, చౌకైన కారు రెనాల్ట్ క్విడ్ కూడా లక్ష రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది 2024 తయారీ మోడల్‌లో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు, మీరు 2025లో తయారైన కారును కొనుగోలు చేస్తే, మీకు రూ.25,000 తగ్గింపు లభిస్తుంది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, ఇతర పథకాల కింద తగ్గింపులు ఉన్నాయి. ఈ కారు ధర రూ.4.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీనికి 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది 69 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ. 6.45 లక్షల వరకు పెరుగుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ %హఖ౦% 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది మాన్యువల్‌లో 72 శక్తిని, ఆటోమేటిక్‌లో 100 %న్యూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. నిస్సాన్ మాగ్నైట్, హ్యుందాయ్ వెన్యూ లకు ప్రత్యర్థి అయిన ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది.

# పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే రూ.2 లక్షల వడ్డీ




పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్.. పోస్టాఫీసు పొదుపు పథకాలపై మంచి వడ్డీ రేటును పొందవచ్చు. బ్యాంకులతో పోలిస్తే పోస్టాఫీసు వడ్డీ రేట్లు ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా మారాయి. పోస్టాఫీసు ఒక పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు నేరుగా రూ.2,24,974 స్థిర వడ్డీ లభిస్తుంది. టీడీ అకౌంట్ (టైమ్ డిపాజిట్) పోస్టాఫీసులో ఓపెన్ చేయవచ్చు. 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన (టైమ్ డిపాజిట్) ఖాతాలు పోస్టాఫీసులో తీసుకోవచ్చు. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం పై 6.9 శాతం, 2 సంవత్సరాల పై 7.0 శాతం, 3 సంవత్సరాల పై 7.1 శాతం, 5 సంవత్సరాల పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. మీరు పోస్టాఫీసులో 5 సంవత్సరాల టీడీలో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 7,24,974 లభిస్తాయి. ఈ మొత్తంలో పెట్టుబడి 5,00,000 తో పాటు వడ్డీ రూ.2,24,974 కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్ రూ.1000 టైమ్ డిపాజిట్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చు. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేదు. పోస్టాఫీసులో మీరు జమ చేసిన డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గుర్తించుకోవాలి. పోస్టాఫీసు అనేది ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిని కేంద్రం నిర్వహిస్తుంది. పోస్టాఫీసులో జమ చేసిన ప్రతి డబ్బుకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇటీవలి కాలంలో పెట్టుబడుల పట్ల ప్రజల్లో అవగాహన కూడా పెరిగింది. ప్రజలు తమ డబ్బును పోస్టాఫీసులతో పాటు బ్యాంకులలో కూడా పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల మాదిరిగానే, పోస్టాఫీసులో కూడా అనేక మంచి పథకాలు అమలు అవుతున్నాయి.

శ్రీచక్ర

బుధవారం 25-02-2026



## నా ఇష్టాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు.. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి స్పందించిన స్మృతీ

స్మృతీ మందాన.. ప్రముఖ క్రికెటర్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యక్తిగత కారణాలవల్ల వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ సంగీత స్వరకర్త పలాశ్ ముచ్చల్ తో ప్రేమలో పడి ,ఈ ఏడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లికి కూడా అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే సడన్ గా స్మృతీ మందాన తండ్రి హాస్పిటల్ పాలవడం.. ఆ మరుసటి రోజు పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్లో అనారోగ్యంతో చేరారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అనుకున్న ఈ జంట సడన్గా పెళ్లిని రద్దు చేసుకుంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఇకపోతే వీరిద్దరూ పెళ్లి రద్దు చేసుకోవడానికి అసలు కారణాన్ని తెలియజేయలేదు. కానీ తమ నిర్ణయాన్ని గౌరవించాలని, తమ గోప్యతకు భంగం కలిగించకూడదు అంటూ సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించిన విషయం తెలిసింది. ఇకపోతే ఇప్పుడు పెళ్లి రద్దు తర్వాత తొలిసారి ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్మృతీ మందాన చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా తనను ఎవరు అర్థం చేసుకోలేదని, ఇక దానికంటే మించింది మరొకటి లేదు అంటూ చెప్పుకొచ్చింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమ్మిట్ లో పాల్గొన్న స్మృతీ మందాన మాట్లాడుతూ.. "క్రికెట్ కంటే నాకు మరేది కూడా ఇష్టం లేదు. ఇండియన్ జెర్సీ ధరించామంటే సమస్యలన్నింటినీ పక్కన పెట్టేసి.. ఎలాగైనా సరే విజయం సాధించాలనే కోరిక మనలో బలంగా పాతుకుపోతుంది. ముఖ్యంగా ఆ ఆలోచన మాత్రమే జీవితంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. నిజానికి నాకు చిన్నప్పుడే బ్యాటింగ్ పట్ల ఎంతో పిచ్చి ఉండేది. కానీ దానిని ఎవరూ అర్థం చేసుకోలేదు. అయితే నా మనసులో నేను ఎప్పటికైనా ప్రపంచ ఛాంపియన్ అని పిలవబడాలని కోరుకున్నాను. కి ఊపిరి పోసే ప్రాజెక్ట్ ఏది..? నిజానికి నేను ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని. దేని గురించి ఎక్కువగా ఆలోచించి నా జీవితాన్ని కష్టాల మయం చేసుకోను. నేను నమ్మేది ఒక్కటే తెరవెనుక ఎంత పనిచేసిన మైదానంలో ఏం చేస్తున్నారు అనేదే అందరూ చూసి తీర్పు ఇస్తారు. కానీ నేను.. నన్ను లేదా జట్టు గురించి తీర్పు చెప్పేది మనం తెర వెనుక చేసే పని మాత్రమే". అంటూ స్మృతి మందాన చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం! స్మృతీ మందాన విషయానికి వస్తే.. స్మృతి శ్రీనివాస్ మందాన ఈమె భారత మహిళా జాతీయ జట్టు తరపున ఆడే భారత క్రికెటర్ గా పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో విజయాలను అందుకుంది. 2018 జూన్ లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈమెను ఉత్తమ మహిళ అంతర్జాతీయ క్రికెటర్ గా పేర్కొంది. ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా 2018లో ఎంపికయింది అలాగే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈమెకు ఉత్తమ మహిళా క్రికెటర్ గా అవార్డును ప్రధానం చేశారు.

## అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే!




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివోషనల్ టచ్ తో కూడిన మాస్ సినిమా కావడంతో ఫ్యామిలీస్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓవర్సీస్ బిజినెస్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అఖండ ముందు వరకు బాలకృష్ణ సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉండేది. కానీ అఖండ సినిమా ఆ లెక్కలను మార్చేసింది. దీంతో సీక్వెల్ కు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం ఓవర్సీస్ రైట్స్ మొత్తం ఒకే బయ్యర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మొదట అనుకున్న డీల్ కు, ఇప్పటి పరిస్థితికి కొంత తేడా వచ్చింది. సినిమా విడుదల వాయిదా పడటం, అనుకున్న సమయానికి రాకపోవడంతో ఫైనాన్షియల్ గా డీల్స్ లో కొన్ని మార్పులు జరిగాయట. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? దీంతో ఇప్పుడు నార్త్ అమెరికాలో 'అఖండ 2' బ్రేక్ ఈవెన్ టార్గెట్ రివైజ్ అయినట్లు సమాచారం. లేటెస్ట్ ట్రేడ్ లెక్కల ప్రకారం ఈ సినిమా అక్కడ సేఫ్ జోన్ లోకి రావాలంటే ఏకంగా 1.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సి ఉందట. ఇది చిన్న టార్గెట్ ఏమీ కాదు. బాలయ్య కెరీర్ లోనే ఇది ఓవర్సీస్ లో అత్యంత పెద్ద టార్గెట్ అని చెప్పవచ్చు. గతంలో బాలయ్య సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించినా, ఈ మార్క్ ను టచ్ చేయడం అనేది ఒక సవాలే. ఎందుకంటే బాలకృష్ణ కెరీర్ లో అక్కడ హైయెస్ట్ గ్రాసర్స్ గా నిలిచిన సినిమాలు కూడా ఈ నెంబర్ కు కొంచెం దూరంలోనే ఆగిపోయాయి. ఉదాహరణకు సూపర్ హిట్ అయిన 'భగవంత్ కేసరి' అక్కడ సుమారు 1.26 మిలియన్ డాలర్లు రాబట్టింది. అలాగే 'వీరసింహారెడ్డి' కూడా దాదాపు అదే రేంజ్ లో కలెక్షన్స్ సాధించింది. అంటే ఇప్పుడు 'అఖండ 2' హిట్ అనిపించుకోవాలంటే బాలయ్య తన పాత రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, కెరీర్ బెస్ట్ ఫిగర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! నిజానికి 1.5 మిలియన్ డాలర్లు అనేది మిగతా స్టార్ హీరోలకు సాధారణ విషయం కావచ్చు కానీ, బాలయ్య మార్కెట్ కు ఇది గట్టి టార్గెట్. సినిమా టాక్ ఏమాత్రం తేడా కొట్టినా బయ్యర్లకు నష్టాలు తప్పవు. కేవలం ఆరంభంలో వచ్చే ఓపెనింగ్స్ మీదే కాకుండా, లాంగ్ రన్ ఉంటేనే ఈ బ్రేక్ ఈవెన్ మార్క్ ను దాటగలరు. అయితే అఖండ సిరీస్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్, శివ తత్వం సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఈ టార్గెట్ ను రీచ్ అవ్వడం అసాధ్యమేమీ కాదు. కాకపోతే కంటెంట్ ఎక్స్ట్రార్డినరీగా ఉండాలి. మామూలు హిట్ టాక్ వస్తే సరిపోదు, బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే నార్త్ అమెరికాలో బాలయ్య ఈ 1.5 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటగలరు. మరి బాలయ్య ఈ టార్గెట్ ను ఎలా ఛేదిస్తారో చూడాలి.

## బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం!



**ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి.**

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒక్కో అప్డేట్ తో మేకర్స్ వాటిని పెంచుకుంటూ పోతున్నారు. కొత్త కొత్త అప్డేట్స్ తో సందడి చేస్తూ మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? మేకర్స్ కూడా అదే నమ్మకంతో ఉన్నారు. ముఖ్యంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను అని చెప్పాలి. ఎందుకంటే ఆయనకు ఇప్పుడు భారీ హిట్ అవసరం. చాలా కీలకం కూడా. బాలయ్యతో అఖండ చేసి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న బోయపాటి.. ఆ తర్వాత నుంచి ఇప్పటి ఒక్క మూవీ మాత్రమే రూపొందించారు. అదే రామ్ పోతినేని స్కంద. భారీ అంచనాల మధ్య రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన స్కంద మూవీ డిజాస్టర్ గా మిగిలింది. ఆ సమయంలో బోయపాటి శ్రీను విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. స్కంద తర్వాత అఖండ 2 తాండవంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమాతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! అయితే బోయపాటి, బాలయ్య కాంబినేషన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే వారి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. ఒక్కటి కూడా నిరాశపరిచిందని చెప్పలేం. సింహ, లెజెండ్, అఖండ.. మూడు కూడా ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయ్యాయి. కాబట్టి ఇప్పుడు అఖండ 2 క్లిక్ అవుతుందని కూడా అంచనాలు ఉన్నాయి. ఆ సినిమా కోసం బోయపాటి కొన్ని నెలల పాటు స్క్రిప్ట్ వర్క్ చేశారు. దర్శకత్వం వహించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టు మూవీని తీర్చిదిద్దారని తెలుస్తోంది. అదే సమయంలో అఖండ విజయం.. బోయపాటికి నెక్స్ట్ మూవీ విషయంలో హెల్ప్ అవుతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఆయన తన తదుపరి సినిమా చేయనున్నారని సమాచారం. మరి అఖండ 2 తాండవం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో వేచి చూడాలి.



## ప్రభాస్ ను నమ్మి.. రూ.4500 కోట్లా?

ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బాహుబలి తర్వాత ఆయన మార్కెట్ రేంజ్ పెరిగిన మాట వాస్తవమే అయినా, ప్రతీ సినిమాకు వందల కోట్ల బిజినెస్ జరగడం అనేది చిన్న విషయం కాదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న ఐదు సినిమాలు బడ్జెట్ పరంగానే కాదు, బిజినెస్ పరంగా కూడా భారీగానే ఉన్నాయి. అయితే ఈ సినిమాలపై మార్కెట్ లో వినిపిస్తున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. ముందుగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజా సాబ్' పై బయట బజ్ కాస్త తక్కువగానే ఉన్నా, హారర్ కామెడీ జానర్ కాబట్టి సేఫ్ జోన్ లోనే ఉంది. దీనికి దాదాపు రూ. 400 కోట్ల వరకు బిజినెస్ జరిగే ఛాన్స్ ఉందట. ఇక హను రాఘవపూడి 'ఫౌజీ' సినిమా వార్ డ్రామాగా వస్తోంది. దర్శకుడికి ఉన్న క్లాస్ ఇమేజ్, ప్రభాస్ మాస్ ఇమేజ్ కలిస్తే.. ఈ సినిమా మీద ట్రేడ్ లో రూ. 600 కోట్ల వరకు అంచనాలు ఉన్నాయి. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ఇక అసలైన మార్కెట్ పెద్ద సినిమాల దగ్గరే ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కు పార్ట్ 1 సక్సెస్ బాగా ప్లస్ అవుతుంది. ఆ హైప్ తో ఈజీగా రూ. 800 నుంచి 900 కోట్ల బిజినెస్ ఆశించవచ్చు. అలాగే సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమాపై ఉన్న క్రేజ్ వేరు. ఈ కాంబినేషన్ కున్న డిమాండ్ దృష్ట్యా రూ. 1200 కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యం లేదు. వీటన్నింటిలో పెద్దది 'కల్కి 2'. మొదటి భాగం గ్లోబల్ గా ఆడింది కాబట్టి, రెండో భాగం బిజినెస్ అంతకు మించి ఉండబోతోంది. రైట్స్ పరంగా చూసుకుంటే ఇది రూ. 1350 కోట్ల మార్కును టచ్ చేసే అవకాశం ఉంది. ఇలా చూస్తే ప్రతీ సినిమా తనదైన స్థాయిలో మార్కెట్ ను సెట్ చేసుకుంటూ పోయేలా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం వినిపిస్తున్న ప్రాథమిక అంచనాలు మాత్రమే. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఈ ఐదు సినిమాల మొత్తం లెక్కలు ఒకసారి గమనిస్తే అసలు విషయం అర్థమవుతుంది. రాజా సాబ్ నుంచి కల్కి 2 వరకు ప్రభాస్ లైనప్ లో ఉన్న సినిమాలన్నింటినీ కలిపి చూస్తే.. రాబోయే రోజుల్లో ప్రభాస్ మీద జరగనున్న టోటల్ బిజినెస్ లెక్కలు మారుతున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ ఐదు సినిమాల మొత్తం బిజినెస్ దగ్గర దగ్గర రూ. 4000 వేల నుంచి 4500 కోట్ల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక హీరో మార్కెట్ ఈ రేంజ్ లో ఉండటం విశేషమే. అయితే ఇంత భారీ బిజినెస్ జరగడం ఎంత గొప్పో, అంతే రిస్క్ తో కూడుకున్న పని కూడా. ఏ చిన్న తేడా వచ్చినా బయ్యర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కాంబినేషన్ల క్రేజ్ మీదే కాకుండా కంటెంట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటేనే ఈ నెంబర్లు సాధ్యమవుతాయి. మరి బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఈ టార్గెట్ ను ఎలా రీచ్ అవుతారో, ఈ 4500 కోట్ల మార్కును ఎలా జస్టిఫై చేస్తారో వేచి చూడాలి.



## రిసార్ట్ లో ప్రగ్యా హొయలు.. హాట్ ట్రీట్ కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!



ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించిన ఈమె.. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయాన్ని అందుకున్న ఈమె.. క్రమంగా మోడల్గా ఎదిగింది. కళా , సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం లభించింది . కాలక్రమేనా మోడల్గా అవతరించిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని.. మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను సొంతం చేసుకుంది. మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, డాబర్ వాటిక, ఎఫ్బిబి, రిలయన్స్ డిజిటల్ వంటి పాపులర్ బ్రాండ్స్ కు అంబాసిడర్ గా కూడా పనిచేసింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఇక మరొకవైపు సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. 2015లో ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో చిత్రాలు చేసి సినీ రంగంలోకి అరంగేట్రం చేసింది. అలా 2015లో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచే సినిమాలో హీరోయిన్గా నటించి భారీ పాపులారిటీ అందుకుంది. అంతేకాదు ఇందులో ఉత్తమ నటన కనబరిచినందుకు ఈమెకు ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా లభించింది. అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com